# ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు.



**పెన్ పవర్ – శ్రీకాళహస్తి. జూలై 04:** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను శ్రీకాళహస్తిలోని సరస్వతీస్వతిబాయి ప్రభుత్వ పురపాలక ఉన్నత పాఠశాలలో ఎంఈఓ భువనేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, విద్యార్థులు ఉపాధ్యాయులు ఆయన చిత్ర పటానికి పలమాలలు వేసి నివాళులర్పించారు, ఎంఈఓ భువనేశ్వరి మాట్లాడుతూ.

అల్లూరి సీతారామరాజు ఒక పోరాట యోధుడు, మంచి ఆయుర్వేద వైద్యుడుని మంచి రచయితని, అల్లూరి సీతారామరాజు పోరాటం, సేవలను కొనియాడారు.ఏడు సంవత్సరాల వయసు నుంచే అల్లూరి సీతారామరాజు తండ్రి ఆయనకు దేశభక్తిని తెలియజేశారని ఆనాటి నుంచి బ్రిటిష్ వారిని ఎదిరించిన పోరాట వీరుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు, గిరిజనుల హక్కుల కోసం వీర మరణం చెందిన మహావీరుడు అటువంటి మహానీయులు త్యాగాలు గుర్తు చేసుకుని మంచి భావిభారత పౌరులుగా ఎదగాలని సూచించినారు,అల్లూరి పోరాట పటిమ, దేశభక్తి నేటి యువతకు ఆదర్శం కావాలన్నారు.

# మరణమే లేని పోరాటయోధుడు అల్లూరి-అబ్బూరి తాతయ్య



**పలమనేరు జూలై 04,(పెన్ పవర్):** మరణమే లేని పోరాటయోధుడు అల్లూరి సీతారామరాజు అని పట్టణ బీజేపీ అధ్యక్షులు అబ్బూరి తాతయ్య నాయుడు అన్నారు.గురువారం అల్లూరి సీతారామరాజు 127వ జయంతి,పుట్టినరోజు సందర్భంగా పలమనేరు పట్టణము బిజెపి కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఇందులో తాతయ్య మాట్లాడుతూ..అల్లూరి జీవితచరిత్రను కార్యకర్తలందరికీ తెలిపి,అల్లూరి సీతారామరాజు రామరాజు గురించి యువతకు అంతా బోధించారు.ఇందులో
ఆంజనేయులు,కాంతమ్మ,రమాదేవి,వెంకటరమణ,వెంకటాద్రి,సుబ్రహ్మణ్యం,బసవలింగప్ప, చిన్నరెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం ఎంపీడి ఓ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక,





**కుప్పం, జులై 04 పెన్ పవర్ న్యూస్ :** గురువారం కుప్పం ఎంపీడి ఓ కార్యాలయంలో ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో భాగంగా ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్...జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డ్వామా పిడి ఎన్.రాజశేఖర్ లు ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్నారు.

ప్రజల నుండి అందుతున్న అర్జీలను సంబంధిత శాఖలకు ఎండార్స్మెంట్ ఇస్తూ పరిష్కరించాలని ఆదేశాలు ఇస్తున్న జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్

ఈ కార్యక్రమం లో కుప్పం ఆర్డీఓ శ్రీనివాసులు, వివిధ సంబంధిత శాఖల నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గాడితప్పిన పాలన సరిదిద్దడానికి పర్యటనలు

- తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు సుబ్బయ్య.



**పెన్ పవర్ – శ్రీకాళహస్తి టౌన్, 04:** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ సుడిగాలి పర్యటన అంటూ ఓ దినపత్రికలో వార్త రావడంపై తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు సుబ్బయ్య తీవ్రంగా ఖండించారు,శ్రీకాళహస్తిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు ,ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019 నుంచి 2024 వరకు వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, కుమార్తె బియ్యపు పవిత్ర రెడ్డి, సతీమణి బియ్యపు శ్రీవాణి రెడ్డి, కుమారుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వారి పెత్తనం కొనసాగిస్తూ రాజ్యమేలిప్పుడు మాత్రం ఆ దినపత్రికలో ఇలాంటి కథనాలు రాలేదని, నేడు ప్రజాసేవ చేయడానికి గాడి తప్పిన పాలన సరిదిద్దడానికి,ఆమె ఆయా కార్యాలయాలకు వెళ్లి పరిశీలన చేస్తుంటే, అభాండాలు వేయడం సరికాదంటూ హితవుపలికారు,సుధీర్ రెడ్డికి ఆరోగ్యం సరిగా లేకుండా ప్రస్తుతం వైద్యం చేయించుకుంటున్నారని, అందువల్లే ఆయన నియోజకవర్గంలో కనబడటం లేదని,కావాలనే ప్రతిపక్షానికి చెందిన పత్రిక ఆయన శ్రీకాళహస్తిలో లేకుండా హైదరాబాద్ లో ఉన్నారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని,రేపు అదే పత్రికలో క్షమాపణ కోరుతూ వారు ప్రచురణ చేయాలని వారు ఆ పత్రికను డిమాండ్ చేశారు.

# ఉచిత అన్నదానం తనిఖీ చేసిన బొజ్జల బృందమ్మ





**పెన్ పవర్ – శ్రీకాళహస్తి, జూలై 04:** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ఉచిత అన్నదాన కాంప్లెక్స్ ను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు, భక్తుల వద్దకు వెళ్లి ఆహార నాణ్యతను అడిగి తెలుసుకున్నారు,భక్తులకు నాణ్యమైన భోజనం అందించాలని బొజ్జల బృందమ్మ, సతీమణి బొజ్జల రిషితా రెడ్డి అధికారులకు తెలియజేశారు, పరిశుభ్రతను పాటించాలని సూచించారు,ఈ కార్యక్రమంలో పాల సొసైటీ మాజీ చైర్మన్ ముని రాజానాయుడు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ స్థాపన కు అల్లూరి సీతారామరాజు చూపిన బాట మనకు ఆదర్శప్రాయం : జిల్లా కలెక్టర్





**కుప్పం, జూలై 04 పెన్ పేపర్ న్యూస్ :** సమాజ స్థాపన కు అల్లూరి సీతారామరాజు చూపిన బాట మనకు ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. గురువారం కుప్పం ఎంపిడిఓ కార్యాలయంలో అల్లూరి సీతారామ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర మహా సంగ్రామంలో మహెూజ్వల శక్తిగా వెలుగొందారని, పీడిత గిరిజన ప్రజలను స్వతంత్ర సంగ్రామానికి సమాయత్తం చేసిన ఈ మహనీయుడిని స్ఫూర్తితో మనం పురోగమించాల్సిన అవసరమే ఇప్పటికి ఉందన్నారు. అల్లూరి సీతారామ రాజు 1897 జూలై 04న విజయనగరం సమీపంలోని పాండ్రంగిలో జన్మించారని, ఆరవ తరగతి చదువుతున్న వయసులోనే తండ్రిని కోల్పోవడం రాజు జీవితంలో పెనుమార్పులే తీసుకువచ్చిందని అన్నారు. కొండలు, అడవులలో తిరుగుతూ, గిరిజనుల జీవన విధానాన్ని గమనిస్తూ ఉండేవారని, జ్యోతిష్యం, వాస్తు శాస్త్రం, హఠ యోగం, కవిత్వం నేర్చుకున్నారని, వీటితో పాటు సంస్కృతం, ఆయుర్వేదం కూడా నేర్చుకున్నారన్నారు. ఆ రోజుల్లో ఏజన్సీ ప్రాంతంలోని ప్రజలు తెల్లదొరల చేతిలో అనేక దురాగతాలకు, దోపిడీలకు, అన్యాయాలకు గురయ్యేవారని, శ్రమదోపిడి, ఆస్తుల దోపిడి, స్త్రీల మానహరణం సర్వసాధారణంగా జరుగుతూ ఉండేవని, మన్యంలో గిరిజనుల జీవితం దుర్భరంగా ఉండేవన్నారు. మన్యం వాసుల కష్టాలను కడతేర్చటానికి, తెల్లదొరల దోపిడీని ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాటం చెయ్యాలని నిర్ణయించుకున్నారన్నారు. గిరిజన ప్రజల అభ్యున్నతి కి పాటుపడిన అల్లూరి సీతారామరాజు 27 ఏళ్ళ వయసులోనే అమరవీరుడయ్యాడని తెలిపారు.

ఈ కార్యక్రమం లో కుప్పం ఆర్ డి ఓ శ్రీనివాసులు, డ్వామా పి డి రాజశేఖర్,డి ఆర్ డి ఎ పిడి తులసి తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లాలో బహిరంగ ధూమపానం మరియు స్కూల్స్/కాలేజీల దగ్గర పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై కఠిన చర్యలు



- 3 పేజి తరువాయి

ఏదో ఒక రూపంలో పొగాకు ఉత్పత్తులను వినియోగిస్తున్నారు. ఆశ్చర్యకరంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సగటున రోజుకి 250 కంటే ఎక్కువ మంది పిల్లలు పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని ప్రారంభిస్తున్నారు కాగా భారతదేశంలో సగటున రోజుకి 5,500 మంది పిల్లలు ప్రతిరోజు పొగాకు వాడకాన్ని ప్రారంభిస్తున్నారు. వీరిలో ఎక్కువమంది వాటికి బానిసలుగా మారుతున్నారని తెలిపారు.

అంతేకాకుండా జువైనల్ జస్టిస్ చట్టంలోని సెక్షన్ 77 ప్రకారం ఎవరైనా మత్తు కలిగించే పదార్థాలు లేదా మద్యం లేదా పొగాకు ఉత్పత్తులు లేదా సైకోట్రోపిక్ పదార్థాన్ని కలిగిన ఉత్పత్తులని తగిన అర్హత కలిగిన వైద్యుల ఆదేశానుసారం తప్ప ఇంకా ఏ ఇతర సందర్భాల్లోనైనా పిల్లలకు ఇచ్చిన లేదా ఇవ్వడానికి కారణమైనా వారికి ఏడేళ్లు వరకు కఠిన కారాగార శిక్ష విధించబడుతుంది మరియు లక్ష రూపాయల వరకు జరిమానా కూడా విధించబడుతుంది.

ఈ ప్రయత్నాలకు అనుగుణంగా ఎస్పీ చిత్తూరు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో "నో స్మోకింగ్" బోర్డులను వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కాట్పా చట్టం లోని సెక్షన్ -4 ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధం.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎస్.ఆరిఫుల్లా, డి.టి.సి. సి.ఎస్పీ శ్రావణ్ కుమార్, సంబంధ్ హెల్త్ ఫౌండేషన్ మేనేజర్ ప్రమోద్ కుమార్, డి ఎం అండ్ హెచ్ ఓ డా.ప్రభావతి దేవి, జిల్లా లోని ఇన్స్పెక్టర్ లు, ఎస్..ఐ. లు పాల్గొన్నారు.



# తాడుతో ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య.



**బంగారుపాళ్యం, జులై 04 పెన్..పవర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజవర్గం, బంగారుపాళ్యం మండలం, నల్లగాంపల్లి పంచాయతీ ఎన్ పీ నగర్ కాలనీకి చెందిన పీఎం చిరంజీవి వయసు 41 సంవత్సరాలు తండ్రి ( లేట్) మొగిలయ్య వృత్తి కూలీ చేసుకునే ఇతను కొద్ది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ, గురువారం ఉదయం 5 గంటలకు ఇంటిలో ఎవరు లేని సమయంలో మోల్డింగ్ కమ్మికి తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని చనిపోవడం జరిగింది. ఈ కేసును బంగారు పాళ్యం అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ ఎ.ఎస్.ఐ మల్లప్ప కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

# హెూంగార్డ్స్ చేత గౌరవ వందనం స్వీకరించిన పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్

- భక్తుల పట్ల గౌరవం మెలగాలి
- ఆలయ ప్రతిష్ట పెంచే విధంగా నడుచుకోండి
- స్వామి నామ స్మరిస్తూ భక్తులను చిరునవ్వుతో పలకరించాలి





**కాణిపాకం, జులై 04 పెన్ పవర్ న్యూస్ :** స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయ ప్రతిష్ట పెంచేలా హెూంగార్డ్స్ కి సూచించారు. గురువారం సాయంత్రం కాణిపాకం పర్యటనలో భాగంగా అతిథి గృహానికి విచ్చేసిన పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్ కి ఆలయ హెూంగార్డ్స్ గౌరవ వందనం చేశారు. అనంతరం మురళిమోహన్ ని హెూంగార్డ్స్ శాలువతో సత్కరించారు. అనంతరం హెూంగార్డ్స్ తో ఎమ్మెల్యే మురళిమోహన్ మాట్లాడుతూ.. కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయంకు విచ్చేసే భక్తుల పట్ల ఆలయంలో విధులు నిర్వర్తించే హెూంగార్డ్స్ గౌరవంగా మెలగాలని, ఆలయ ప్రతిష్ట పెంచే విధంగా నడుచుకోవాలని సూచించారు. భక్తుల పట్ల దురుసుతనంగా ప్రవర్తించరాదని స్వామి వారి నామం స్మరిస్తూ భక్తులను చిరునవ్వుతో పలకరించాలని చెప్పారు. ఎవరైన తప్పుడు పనులకు, అక్రమాలకు పాల్పడినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఆలయ అధికారులతో మొదలుకుని చిరు ఉద్యోగి వరకూ అందరికి అందుబాటులో ఉంటానని, నేరుగా తమ సమస్యలు తన దృష్టికి తీసుకుని రావచ్చని తెలియజేశారు. హెూంగార్డ్స్ సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే తమ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్, మరియు నియోజకవర్గం, మండల, స్థానిక నాయకులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షను రద్దు చేయాలని దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ చిత్తూరులో విజయవంతం

- ఎన్ టి ఏ సంస్థను రద్దు చేయాలి
- కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి
- నీట్ పరీక్షను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పోరాటం చేయాలి
- ఏఐఎస్ఎఫ్ చిత్తూరు జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్



**చిత్తూరు జూలై 04 పెన్ పవర్ న్యూస్ :** నీట్, యూజీసీ నెట్ పేపర్ లీకేజీల నిర్లక్ష్యానికి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని దేశవ్యాప్త విద్యాసంస్థలు బంద్ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చిత్తూరులో విజయవంతంగా ముగిసింది అని ఏఐఎస్ఎఫ్ చిత్తూరు జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్యతో వ్యాపారం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకొని పేద మధ్య బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేటువంటి పద్ధతులలో పేపర్ లీకేజీలు చేస్తున్న ఆ పరీక్షను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు తక్షణమే నీట్ పరీక్షను రద్దు చేస్తూ నీట్ పరీక్ష నిర్వహించిన ఎన్టిఏ సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు జాతీయస్థాయి పరీక్షలను నిర్వహించడంలో విఫలమైందని తీవ్రమైన అవకతవకలు, వ్యత్యాశాలతో, భాద్యతారాహిత్యంతో పరీక్షలు నిర్వహించారు. నీట్ పరీక్షా లీకేజ్ తెరవెనుక కుంభకోణం, నీట్ స్కామ్ పై సమగ్ర దర్యాప్తు నిర్వహించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశంలో విద్య మరియు ప్రజాస్వామ్యం పై దాడికి వ్యతిరేకంగా జులై 4న తేదీన దేశ వ్యాప్తంగా కేజీ నుండి పీజీ విద్యా సంస్థల బంద్ విజయవంతంగా జరిగింది. ఎన్డీఏ వ్యవస్థను రద్దు చేయాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని,ఇటీవల నెట్, నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని,నీట్ పరీక్షా విధానాన్ని రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలి డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష నిర్వహించే విధులు రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సురేష్,రోహిత్ విద్యార్థులు పాల్గొన్నారు..

## రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా నిరసన



**కర్నూలు, పెన్ పవర్ జులై 4 :**జులై రెండవ తేదీన పార్లమెంట్ సమావేశంలో జరిగిన పార్లమెంట్ లో ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడైన రాహుల్ గాంధీ హిందువుల పట్ల పరమ దుర్మార్గంగా దూషిస్తూ, విషం కక్కుతున్న రాహుల్ గాంధీ వాక్యాల్ని నిరసిస్తూ, బిజెపి నాయకులు ధర్నా నిరసన చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేశవ రామ్ చౌదరి బిజెపి యువ మెర్చ జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో భరత్ యువ మోర్చా కర్నూలు జిల్లా కార్యదర్శి మాలతి ఎస్సీ యువమొర్చ జిల్లా అధ్యక్షురాలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

## భూసార పరీక్షలతో ఎరువుల ఖర్చు ఆదా. ఏడిఏ భాస్కరయ్య





**పెన్ పవర్ – ఏర్పడే.జూలై 04.**

భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా పంటలకు ఎరువులు వాడితే ఎరువులపై ఖర్చు బాగా తగ్గించవచ్చునని వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ భాస్కరయ్య తెలిపారు. ఏర్పేడు మండలం యం. డి. పుత్తూరు లో " ఆత్మ" సహకారంతో భూసార పరీక్షలపై ఆయన రైతులకు శిక్షణ ఇచ్చారు. భూసార పరీక్షల ద్వారా నేల ఆరోగ్యం, పోషకాల అందుబాటు, లోపాల గురించి రైతులకు తెలుస్తుందని తెలిపారు. ఈ ఫలితాలను బట్టి నేల ఆరోగ్యం బాగుకు, లోపాలు సరిదిద్దడానికి చర్యలు తీసుకుంటే పంటలలో అధిక దిగుబడులు వస్తాయని వివరించారు. గ్రామంలోని చౌడు భూములకు జింకు, నానో డిఏపి ఎరువులు పంటపై స్ప్రే చేస్తే మంచి ఫలితం ఉంటుందని సూచించారు. వరి సాగులో చేపట్టవలసిన మేలైన సాగు పద్ధతులు, చీడల నివారణ గురించి జిల్లా వనరుల కేంద్రం ఏఓ వేణుగోపాలరావు రైతులకు వివరించారు. వరి సాగులో నానో ఎరువుల వాడకం సూక్ష్మ పోషకాల గురించి ఇఫ్కో క్షేత్ర అధికారి మణిచంద్ర తెలిపారు. మండల వ్యవసాయ అధికారి షణ్ముగం మండలంలో వ్యవసాయ శాఖ అందిస్తున్న సేవల గురించి వివరించి వాటిని రైతులు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతులతో పాటు గ్రామ సర్పంచి మోహన ప్రియ వ్యవసాయ సహాయకురాలు భారతి పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్




**కర్నూల్ ,జులై 4వ తేదీ, పెన్ పవర్ న్యూస్:-**

గాంధీ విగ్రహం వద్ద రంగన్న (ఎస్ఎఫ్ఐ) జిల్లా అధ్యక్షులు అబ్దుల్లా జిల్లా కార్యదర్శి (ఎస్ఎఫ్ఐ ) రమణ (పి డిఎస్ యు) నగర కార్యదర్శి సోమన్న (ఏఐఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షుడు షాబీర్ భాష (ఏఐఎస్ఎఫ్) జిల్లా కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షులు విద్యా సంఘాలు ఆధ్వర్యంలో ధర్నా నిరసన చేయుచున్నారులి

(%చీజుజు% సమస్య పరిష్కారానికై రాష్ట్రవ్యాప్త0 గా బంద్ పిలుపుమేరకు ధర్నాలు నిరసనలు చేయుచున్నారు )

**డిమాండ్స్**

1) నీట్ పరీక్షను మళ్ళీ నిర్వహించాలి.
2) నీట్ లీకేజీపై సుప్రీం కోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి. బాధ్యులను కఠినంగా శిక్షించాలి.
3) పేపర్ లీకేజీపై నరేంద్ర మోదీ ప్రభుత్వం భాద్యత వహించి, దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి.
4)%చీూా% ను రద్దు చెయ్యాలి కేంద్ర విద్యా శాఖ మంత్రి ని వెంటనే తొలగించాలి.
5) నీట్ నిర్వహణ బాధ్య త రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలి
6). బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలి
7) పీ హెచ్ డి అడ్మినిస్ట్రేషన్లు కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధాన ము వెనక్కి తీసుకోవాలని
8) టి ఐ ఎస్ ఎస్ ము%శీ% బయి ఐఐటి ముంబాయి నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వరకు చెయ్యాలి
9) విద్యార్థి సంఘాల నేతలపై అక్రమ కేసులు నిర్బంధాలు యూనివర్సిటీలలో స్వేచ్ఛ వ్యక్తీకరణ ప్రజాస్వామ్య అణిచివేత చర్యలు ఆపాలననీ
10) పాఠశాల లా మూసివేత ను ఆపాలని

అని 50 మంది విద్యార్థులతో ధర్నా నిరసన చేయుచున్నారు

## 32వ డివిజన్ నందు కాలువ పూడికలు తీసివేత.



**చిత్తూరు, జులై 04 పెన్ పవర్ న్యూస్ :** చిత్తూరు నియోజకవర్గ శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ నాయుడు ఆదేశాల మేరకు చిత్తూరు నగరపాలక సంస్థ శానిటేషన్ సిబ్బందిచే 32వ డివిజన్ నందు కాలువ పూడికలు తీయిస్తున్న టిడిపి నాయకురాలు హేమావతి, సచివాలయ శానిటేషన్ సిబ్బంది మరియు సచివాలయ వార్డ్ అడ్మిన్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు కు ఘన నివాళులు





**చిత్తూరు, జులై 04 పెన్ పవర్ న్యూస్ :** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎస్. కె.రబ్బానీ బాషా,

బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా గురువారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి ఎస్.మూర్తి, భూగర్భ జలాలు శాఖ డి డి.గంగాధర్ రెడ్డి, గృహ నిర్మాణ సంస్థ పి డి. పద్మనాభం, జిల్లా మత్స్య శాఖ ఏ డి.రవీంద్ర రెడ్డి లతో కలసి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల, గిరిజన, సాంఘిక సంక్షేమ, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం



**కాణిపాకం, జులై 04 పెన్ పవర్ న్యూస్ :** శ్రీ స్వామి వారి దేవస్థానం నిత్య అన్నదానం ట్రస్ట్ కి విరాళంగా 1,00,116/- రూపాయలు, (చెక్కు) ను అందించిన ప్రత్యూష సాయి గుంటూరు వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాటు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ విగ్నేష్, తదితరులు ఉన్నారు.

## పేద ముస్లిం మహిళలకు వరం దుల్హన్

- టీడీపీ మైనార్టీ నేత జావేద్.



**పెన్ పవర్ – శ్రీకాళహస్తి.జూలై 04:**పేద ముస్లిం మహిళలకు దుల్హన్ పథకం ఒక వరమని తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగం నాయకులు జావెద్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల కోసం ఈ పథకాన్ని మళ్లీ ప్రవేశ పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పేద ముస్లిం యువతుల వివాహానికి ఆర్థిక సహాయం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 'దుల్హన్ –చంద్రన్న పెళ్లి కానుక' పథకం అమలు చేయాలని నిర్ణయించిందన్నారు. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నారా చంద్రబాబునాయుడు పేద ముస్లిం బాలికల వివాహం కోసం దుల్హన్ పేరిట రూ.50వేలు అందించే వారన్నారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 'వైఎస్ఆర్ పెళ్లి కానుక' పేరుతో రూ.లక్ష ఇస్తామని చెప్పి అనేక ఆంక్షలతో పేద ముస్లింలకు మోసం చేశారని జావేద్ ఆరోపించారు. అందుకే ఇటీవల జరిగిన ఎన్నికల్లో ముస్లింలు వైసీపీకి బుద్ధి చెప్పారన్నారు. ప్రస్తుతం టీడీపీ అధికారంలో రాగానే దుల్హన్ పథకం పేరు మార్చి ప్రతి పేద ముస్లిం యువతి వివాహానికి రూ.లక్ష ఆర్థిక సహాయం అందించే విధంగా ఉత్తర్వులు జారీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఇందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండీ ఫరూక్ తో పాటు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## అనారోగ్యంతో మృతి చెందిన టిడిపి కార్యకర్త చిరంజీవి భౌతికకాయానికి నివాళ్ళు అర్పించిన ఎమ్మెల్యే మురళిమోహన్



**బంగారు పాల్యం జూలై 04 పెన్ పవర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలం, నల్లగాంపల్లె గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త చిరంజీవి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న చిరంజీవి మృతిదేహాన్ని ఎమ్మెల్యే మురళిమోహన్ సందర్శించి నివాళ్ళు అర్పించారు. అనంతరం అక్కడే శోకసంద్రంలో మునిగిన మృతుడి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఓదార్చారు. తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీకి చిరంజీవి చేసిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళిమోహన్, బంగారుపాళ్యం మండల పార్టీ అధ్యక్షులు ఎన్.పి.జయప్రకాశ్ నాయుడు, క్లస్టర్ ఇంఛార్జ్ ధరణీ ప్రసాద్ మరియు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్ కు ఘన సత్కారం



**బంగారు పాల్యం, జూలై 04 పెన్ పవర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళిమోహన్ ని బంగారుపాళ్యం మండల సచివాలయ డిజిటల్ అసిస్టెంట్స్ లు ఘనంగా సత్కరించారు. గురువారం మధ్యాహ్నం బంగారుపాళ్యం మండల పార్టీ కార్యాలయంకు చేరుకున్న ఎమ్మెల్యే మురళిమోహన్ ని మండల సచివాలయ డిజిటల్ అసిస్టెంట్స్ లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం మురళిమోహన్ దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్ళారు. దీనిపై సానుకూలంగా స్పందించి ఆయన వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళిమోహన్, బంగారుపాళ్యం మండల పార్టీ అధ్యక్షులు ఎన్.పి.జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం ఎంపీడి ఓ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక,





**కుప్పం, జులై 04 పెన్ పవర్ న్యూస్ :** గురువారం కుప్పం ఎంపీడి ఓ కార్యాలయంలో ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో భాగంగా ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్... జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డ్వామా పిడి ఎన్.రాజశేఖర్ లు ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్నారు. ప్రజల నుండి అందుతున్న అర్జీలను సంబంధిత శాఖలకు ఎండార్స్మెంట్ ఇస్తూ పరిష్కరించాలని ఆదేశాలు ఇస్తున్న జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్

ఈ కార్యక్రమం లో కుప్పం ఆర్డీఓ శ్రీనివాసులు, వివిధ సంబంధిత శాఖల నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించండి





**బంగారుపాళ్యం, జులై 04 పెన్ పవర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలం, తుంబకుప్పం గ్రామానికి చెందిన రైతు నాయకుడు ఆవుల శాంతమూర్తి..

గురువారం తన మామిడి పంట పొలంలో మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో మోసపోయామని,

ఈ 2024వ సంవత్సరంలో తన మామిడి పంట పొలంలో సుమారు 25 టన్నులు దాకా పంట రావడంతో, గత వారం రోజులుగా జిల్లా కలెక్టర్ స్పందించి రైతులకు గిట్టుబాటు ధర 24 రూపాయలకు తగ్గకుండా ఇవ్వాలని తెలపడంతో,

బంగారు పాళ్యం మార్కెట్ యాజమాన్యాలు కానీ, ర్యాంపు యాజమాన్యాలు కానీ తాము నష్టాల బాటల్లో ఉన్నామని ఇప్పటికీ రైతులకు న్యాయం చేయక... ధరలను రోజురోజుకు తగ్గించడంతో 30 రూపాయలు ఉన్న ఇప్పటికీ 19 రూపాయలకు రావడంతో మామిడికాయలు సైతం నేల రాలడంతో...

తాము ఇప్పటికే సుమారు రెండు లక్షల రూపాయల వరకు నష్టపోయామని నాలాంటి రైతులు జిల్లాలో చాలావరకు ఉన్నారని.. ఇప్పటి వరకు రైతులు 30% వరకు కాయలు కోయలేదని,ప్రభుత్వం ఈ విషయంపై స్పందించకపోతే తమ లాంటి రైతులు ఉరివేసుకోవాల్సి వస్తుందని ఇప్పటికే మామిడి పంటపై ఎంతో ఖర్చు చేశామని..

తగిన ఆదాయం రాకపోవడంతో బయటి ఫ్యాక్టరీల నుండి వస్తున్న వారిని కూడా ఇక్కడివారు నిలిపివేయడంతో ఫ్యాక్టరీలతో కుమ్మక్కైపోవడంతో..

తమ జీవితాల్లో వెలుగులు పోయాయని మండల రైతు నాయకుడు ఆవుల శాంతమూర్తి తెలిపారు.

సీఎం, పీసీఎల్ డైరెక్టర్ రైతు నాయకుడు చిత్తూరు హరిబాబు నాయుడు గురువారం బంగారు పాళ్యం మండలంలోని మామిడి రైతులను కలుసుకొని..

ఇప్పటికీ నిలిచి ఉన్న 30% మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఈ విషయంపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన..

ఫ్యాక్టరీ యాజమాన్యం సిండికేట్ అయ్యి ధరలు పెంచకుండా మామిడి రైతులను ఇబ్బందికి గురి చేయడం ఏమాత్రం సబబు కాదని,

దీనిపై వెంటనే ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఆర్టికల్చర్ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి న్యాయం చేయాలని, చిత్తూరు రైతు విభాగ డైరెక్టర్ హరిబాబు నాయుడు, మండల రైతు నాయకుడు ఆవుల శాంతమూర్తి తెలిపారు.

## విత్తన శుద్ధి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు





**నంద్యాల, పెన్ పవర్ , జులై 04:**నంద్యాల జిల్లా లో మహాలక్ష్మి అగ్రో సీడ్స్ విత్తన శుద్ధి కేంద్రంలో గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు వ్యవసాయ అధికారి ప్రసాదరావు. తనిఖీలో భాగంగా మొదటగా విత్తన శుద్ధి కేంద్రాలలో విత్తనం ప్రోసెసింగ్ విదానాన్ని మరియు ప్యాకింగ్ విదానాన్ని పరిశీలించారు. తర్వాత విత్తనశుద్ధి కేంద్రంలోని అన్ని రిజిస్టర్ తనిఖీ చేసి మహా లక్ష్మి ఆగ్రో సీడ్స్ నందు నాణ్యత ప్రమాణాలను తెలుసుకోవడానికి 5 వరి విత్తన నమూనాలు తీసి విత్తన ప్రయోగశాల కు పంపించారు.

తదుపరి యజమానులు అందరూ కచ్చితంగా ఫౌండేషన్ రిజిస్టర్ మరియు బ్రిడర్ రిజిస్టర్ నిర్వహించాలని పలు సూచనలు చేయడం జరిగింది. వ్యవసాయ అధికారి ప్రసాద రావు మాట్లాడుతూ ప్రోసెసింగ్ చేసుకునే వారు ప్రభుత్వం నుండి అనుమతి పొందిన రకాలను మాత్రమే మార్కెటింగ్ చేసుకోవాలని ,

ప్రాసెస్సింగ్ ప్లాంట్ రిజిస్టర్, డిస్పాచ్ రిజిస్టర్ బ్రీడర్ రిజిస్టర్ కచ్చితంగా సక్రమంగా నిర్వహించాలని, అదేవిధంగా విత్తనాలు ప్రోసెసింగ్ చేసేప్పుడు కల్తీలు లేకుండా నాణ్యతా ప్రమాణాలను పాటించాలని అన్నారు. అదే విధంగా ప్యాకింగ్ చేసేప్పుడు కూడా ఒక రకంలో ఇంకో రకం విత్తనాలు కలవకుండా జాగ్రత్త పడాలని, విత్తన బాగ్స్ పై ఆ రకం ప్రమాణాలు అన్ని ఉండేలా చూసుకోవాలని సూచించారు. విత్తన చట్టం 1966 కి అనుగుణంగా వ్యాపారం చేసుకోవాలని లేనిచో విత్తన చట్టం 1966 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వాక్సినేషన్ కార్యక్రమం తనిఖీచేసి సంతృప్తి వ్యక్తంచేసిన జిల్లావైద్యాధికారులు



**పలమనేరు జూలై 04,(పెన్ పవర్):**నియోజకవర్గ పరిధిలోని గంగవరం మండలంలో జరుగుతున్న అడల్ట్ బీసీజీ వాక్సినేషన్ కార్యక్రమాన్ని కొత్తపల్లి హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ను జాయింట్ డైరెక్టర్(టీబీ) రమేష్ బాబు, జిల్లా టిబి నియంత్రణ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా సిబ్బందికి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. గంగవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం స్థాయిలో ఇప్పటిదాకా 50 శాతానికి పైగా వ్యాక్సిన్ వేసినట్లు గుర్తించి ఆనందం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమమును ఇలాగే బాధ్యతతో చేసి 100% పూర్తి చేయాలని తెలిపారు.జిల్లా అధికారుల వెంట మండల ప్రధాన వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు,సూపర్ వైజర్ జ్యోతీశ్వర్ మరియు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఇండోర్,ఔట్ డోర్ స్టేడియం ను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**కుప్పం, జూలై 4 పెన్ పవర్ న్యూస్ :** కుప్పంలో గల ఎన్టీఆర్ ఇండోర్ ఔట్ డోర్ స్టేడియం ను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, జిల్లా ఎస్ పి మణికంఠ చందోలు తో కలిసి గురువారం సాయంత్రం పరిశీలించారు... ఎన్టీఆర్ ఇండోర్, ఔట్ డోర్ స్టేడియంలో గల వసతులను పరిశీలించి క్రీడాకారులు ఆడుకునేందుకు వీలుగా మైదా నాన్ని సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, కుప్పం ఆర్డీవో శ్రీనివాసులు, నాయకులు మునిరత్నం, డా.సురేష్ సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు కలరు..

# రాజధాని అమరావతి నిర్మాణం కొరకు రూ.5,116/- ను విరాళమిచ్చిన ఎం.శంకర్ రెడ్డి...

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు చెక్కు ను అందించిన దాత



**కుప్పం, జూలై 4 పెన్ పవర్ న్యూస్ :** రాజధాని అమరావతి నిర్మాణం కొరకు కుప్పం నియోజక వర్గం గుడిపల్లి మండలం పొగురు పల్లి కి చెందిన ఎం.శంకర్ రెడ్డి రూ.5,116/- ల విరాళమును జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కి అందజేశారు.. వివరాల్లోకెళ్తే..

గురువారం కుప్పం ఎంపీడీఓ కార్యాలయం లో నిర్వహిస్తున్న ప్రజా సమస్య పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ని కలిసి రాజధాని అమరావతి నిర్మాణం కొరకు విరాళం అంద జేస్తున్నట్లు విరాళంనకు సంబంధించిన చెక్కును జిల్లా కలెక్టర్ వారికి అందజేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు,డ్వామా పిడి ఎన్.రాజశేఖర్, కుప్పం ఆర్ డి ఓ శ్రీనివాసులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్న హుండీ ఆదాయం





**శ్రీశైలం ,పెన్ పవర్, జులై 04:**అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటిగా విరాజిల్లుతున్న శ్రీశైల క్షేత్రం లో

గురువారం జరిగిన హుండీల లెక్కింపు ద్వారా శ్రీశైల దేవస్థానానికి రూ.3,98,34,583 /-లు నగదు రాబడిగ లభించిందని ఆలయ ఈఓ డి. పెద్దిరాజు తెలిపారు.

ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 28 రోజులలో సమర్పించడం జరిగిందనీ అన్నారు.

అలాగే ఈ హుండీలో 148 గ్రాముల బంగారం, 6 కేజీల 260 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 835 యుఎస్ఏ డాలర్లు, 30 యూరోలు, 2 ఓమన్ రియాల్స్, 2 కత్తార్ రియాల్స్, 105 కెనడా డాలర్లు, 2 సింగపూర్ డాలర్లు, 35 ఆస్ట్రేలియా డాలర్లు, 55 యూ.ఏ.ఈ దిర్హమ్సు. 20 సౌది అరేబియా రియాల్స్, 106 మలేషియా రింగిట్స్, 80 థాయిలాండ్ బాట్స్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీ ల లెక్కింపులో లభించాయనీ ఆయన అన్నారు.

పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమములో ఆలయ ఈఓ .డి. పెద్దిరాజు, డిప్యూటీ ఈవో రవణమ్మ, పలువురు శాఖాధిపతులు, ఆయా విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖాధికారులతో పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్ సమీక్ష



- ప్రతి ఇంటిపై సోలార్ ప్యానల్స్ అమర్చే విధంగా ప్రజల్లో అవగాహన తీసుకురావాలి
- విద్యుత్ ఆదా చేసి ప్రజలపై విద్యుత్ ఛార్జీలు భారం లేకుండా చూసుకోవాలి
- సకాలంలో విద్యుత్ శాఖ అధికారులు స్పందించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన ఎమ్మెల్యే మురళిమోహన్

**చిత్తూరు, జులై 04 పెన్ పవర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గంలో పలు గ్రామాల్లో నివాసాలపై ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను వెంటనే తొలగించాలని విద్యుత్ శాఖ అధికారులకు పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళిమోహన్ ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం చిత్తూరులోని ఓ ప్రైవేటు హోటల్లో పూతలపట్టు నియోజకవర్గం విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే మురళిమోహన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు మండల విద్యుత్ శాఖ అధికారులతో విద్యుత్ సమస్యలపై చర్చించి అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. వ్యవసాయ పొలాల్లో రైతులకు సంబంధించిన ట్రాన్స్‌ఫర్స్ మరమ్మత్తులకు గురైన సమయంలో వేంటనే వాటిని బాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని, సామాన్య వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటిపై సోలార్ ప్యానల్స్ అమర్చే విధంగా ప్రజల్లో విద్యుత్ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని ఆదేశించారు. విద్యుత్ ఆదా చేసి ప్రజలపై విద్యుత్ ఛార్జీలు భారం లేకుండా చూసుకోవాలని, అంతేకాకుండా పొలాల్లో చేతులకు అందేలా వేలాడుతున్న విద్యుత్ తీగలను బాగు చేసి ప్రమాదాలను నివారించాలని ఆదేశించారు. సకాలంలో విద్యుత్ శాఖ అధికారులు స్పందించకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అన్ని గ్రామాల్లో వీధి దీపాలు వెలిగే విధంగా చర్యలు చేపట్టాలని పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళిమోహన్, డిఈ హరి మరియు విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## కాణిపాకం శ్రీ స్వామి వారి సేవలో సీని దర్శకుడు అనిల్ రావిపూడి



**కాణిపాకం, జులై 04 పెన్ పవర్ న్యూస్ :** స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం

శ్రీ స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖ సినీ దర్శకుడు అనిల్ రావిపూడి స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి దర్శన ఏర్పాటు చేసి స్వామి వారి ప్రసాదాలు అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ రమేష్, స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.

## అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి సందర్భంగా విప్లవ జోహార్లు-ఐ.ఎఫ్.టి.యు కొమరం భీమ్ గిరిజన సంఘం



**శ్రీశైలం ప్రాజెక్ట్, పెన్ పవర్ జులై 04:**విప్లవ వీరుడు భరతమాత ముద్దుబిడ్డ అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి పురస్కరించుకొని ఆ విప్లవ వీరుడికి హార్లతో...

శ్రీశైలం మండలం లో స్థానిక భగత్ సింగ్ కాలనీలో ఆయన చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పించారు ఐ.ఎఫ్.టి.యు ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం. అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశ స్వతంత్రం కోసం గిరిజన సింహం అల్లూరి సీతారామరాజు పేరుకి తగ్గట్టుగానే అయన ఒక రామరాజు, అప్పటి గిరిజనుల ను చైతన్య వంతుల్ని చేసిన గొప్ప వీరుడు మన అల్లూరి అని కొనియాడారు. అల్లూరి సీతారామరాజు పోరాట పటిమ నేటి యువతకు స్ఫూర్తి కావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు స్థానిక నాయకులు శిక్షావలి. వెంకటేశ్వర్లు, కే. చాంద్ బాషా, ఎస్. కే అమిత్, శివకుమార్. వై. రమేష్. కొల్లమయ్య శివాని మల్లమ్మ, అచ్చమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్లేయుల సింహస్వప్నం అల్లూరి సీతారామరాజు

ప్రధానో పాధ్యాయులు బాబురెడ్డి



**పలమనేరు జూలై 04,(పెన్ పవర్):**పెద్దపంజాని మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లె పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు గురువారం ప్రధానోపాధ్యాయులు బాబురెడ్డి ఆధ్వర్యంలో ఆంగ్లేయుల సింహం స్వప్నం,ఆదివాసీల ముద్దుబిడ్డ,విప్లవ కెరటం అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు నుఉద్దేశించి బాబురెడ్డి మాట్లాడుతూ.. మన్యం వీరుడు,తెలుగుతల్లి ముద్దుబిడ్డ,విప్లవ కెరటం,తరతరాలకు చెరగని చిరునామా అల్లూరి సీతారామరాజు అని, బ్రిటిషుల గుండెల్లో గునపమై పోరాడి స్వాతంత్ర్య ఫలాలు దేశానికి అందించిన వీరుడని,అలాంటి మహానుభావుడు తాను వీరమరణం పొందినా వీరత్వంతో ప్రజల గుండెల్లో నిత్యం బతికే ఉంటారని ఆదివాసీల హక్కుల కోసం మొదలైన తన పోరాట పయనం బ్రిటిషులను ను దేశం విడిచి వెళ్లేలా చేయించిందని, దేశప్రజల కోసం తాను ఉరికంబమెక్కాడని స్వాతంత్ర ఉద్యమంలో అతను చూపిన ధైర్య సాహసాలు,నిస్వార్థత్వం, పోరాటపటిమా నేటి విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకమని విద్యార్థులందరూ తప్పకుండా అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్రను చదవాలని అల్లూరి వారసులుగా దేశం కోసం పిల్లలందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా అల్లూరి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.అలాగే ఆరవ తరగతి విద్యార్థి అల్లూరి సీతారామరాజు వేషధారణలో వచ్చి అల్లూరి సీతారామరాజు గురించి నాటకీకరణలో చెప్పిన డైలాగులు ఉపాధ్యాయులను విద్యార్థులందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీనాక్షి,వాణిశ్రీ, మాధవన్,రాజేష్ బాబు,ఆంజప్ప, తదితరులు పాల్గొన్నారు.